అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 08 మార్చి 2025 పేజీలు : 04

పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కు 320 కోట్లు మంజూరు

- 266 కోట్లతో కాలువ లైనింగ్ పనులు చేజిక్కించుకున్న ఎస్ఆర్సి ఇన్ఫ్రా

ఎమ్మెల్యే సురేంద్రబాబు సంస్థకే రెండు రీచ్ లు - వచ్చే సీజన్ కు పూర్తి చేయాలని ప్రభుత్వ లక్ష్యం - లైనింగ్ పనులకు ఏర్పాట్లలో గుత్తేదారు

అనంతపురం, మార్చి 7, ప్రభాతవార్త బ్యూరో

ఉమ్మడి అనంతపురం జిల్లాలో హంద్రీ నీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా పుంగనూరు బ్రాంచ్ కెనాల్ ప్రధాన కాలువ లైనింగ్ పనులను కళ్యాణ్ దుర్గం శాసనసభ్యుడు అమిలినేనీ సురేంద్రబాబు నేతృత్వం లోని ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ చేజిక్కించుకుంది.. వచ్చే సీజన్కు లైనింగ్ పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది ఈ నేపథ్యంలో నిర్మాణం పనులను చేపట్టేందుకు గుత్తేదారు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటికే కాలవకు అటు ఇటు ఉన్న ముళ్లకంపలను తీసివేసేందుకు, దారులు క్లీన్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రధాన కాలవలో నీరు ఆగిపోతే నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ఆలోచనలో గుత్తేదారు ఉన్నారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కింద లైనింగ్ పనులు అంటే ఎక్కడో కాదు శ్రీ సత్య సాయి జిల్లా పరిధిలోని జిల్లా సరిహద్దుల్లో ఈ పనులు జరుగుతాయి. హంద్రి నీవా పథకం లో భాగంగా పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కింద వివిధ పనులకు 320 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో ప్రధాన కాలవ లైనింగ్ పనులు చేపట్టేందుకు 266 కోట్లతో ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్ సంస్థ టెండర్ పనులు చేజిక్కించుకుంది. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పనులను రెండు రీచ్ లుగా విభజించారు. రెండు రీచ్‌లుగా టెండర్లు పిలవగా రెండింటిని ఎస్ఆర్సి ఇన్ఫా డెవలపర్స్ సంస్థ చేజిక్కించు కోవడం విశేషం. పుంగనూర్ బ్రాంచ్ కెనాల్ కింద జీరో కిలోమీటర్ నుంచి నుంచి 75 కిలో మీటర్ల వరకు పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులు చేస్తారు. ఈ పనులు కదిరి శాసనసభ నియోజకవర్గంలో జరగనున్నాయి. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ నుంచి ఆయా ప్రాంతాల్లో చెరువులకు నీళ్లు వదిలే విధంగా తూములు కూడా ఏర్పాటు చేస్తున్నారు. లైనింగ్ పనులతో భూగర్భ జలాలు అడుగంటుతాయని, తద్వారా బోర్ల లో నీళ్ళు తగ్గుతాయని అనుమానాలు రైతులలో ఉన్నాయి... ఇదేవిధంగా హంద్రనీవా ప్రధాన కాలువ లో ఉరవకొండ ప్రాంతంలోని జీడిపల్లి రిజర్వాయర్ వద్ద నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ముడిగుబ్బ ప్రాంతం వరకు లైనింగ్ పనులను చేపట్ట నున్నారు. పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కింది భాగాన జీడిపల్లి రిజర్వాయర్ వద్ద నుంచి 216.3 నుంచి 400 కిలోమీటర్ల వరకు హంద్రనీవా ప్రధాన కాలవ లైనింగ్ పనులకు టెండర్లు ఖరారు అయ్యాయి. 936 కోట్లతో చేపట్టే లైనింగ్ పనులను ఐదు రీచ్లుగా విభజించారు. ఈ లైనింగ్ పనులలో మూడు రీచులు ఆర్ వి ఆర్ విశాఖపట్నం సంస్థ , రెండు రీచ్ లు బి ఎస్ ఆర్ ను బెంగళూరు సంస్థ కాంట్రాక్ట్ పనులను చేజెక్కించుకున్నాయి. హంద్రీ నీవా కాలవ లైనింగ్ పనులు చేపట్టేందుకు గుత్తేదారులు సన్నాహాలు చేస్తున్నారు. కాలువలో నీరు రావడం తగ్గిపోవడంతో వచ్చే సీజన్లోగా లైనింగ్ పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు అధికారులు సన్నాహాల్లో ఉన్నారు.ఆరు నెలల్లో లైనింగ్ పనులు పూర్తి చేయాలని నిబంధన పెట్టారు.ఓవైపు లైనింగ్ పనులు చేయొద్దని రైతులు, ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తుంటే పనులు చేసేందుకు అధికారులు ,గుత్తేదారులు తమ ప్రయత్నాల్లో తామున్నారు. కాలువ వెడల్పు పనులు మేఘా, విపియర్ సంస్థలకు..... అదేవిధంగా మల్యాల నుంచి జీడి పల్లి జలాశయం వరకు 800 కోట్లతో హంద్రీ నీవా కాలవ వెడల్పు పనులు 3850 క్యూసెక్కుల సామర్తము తో చేపడుతున్నారు. మెగా ఇంజనీరింగ్ సంస్థ, విపిఆర్ ఇన్ఫ్రా కంపెనీ లకు పనులు అప్పగించారు. హంద్రీ నీవా కాలువ లో నీరు నిలుపుదల శనివారం చేస్తున్నారు.. ఇప్పటికే కాలువ లో నీరు తగ్గాయి..దీంతో ఇక్కడ కాలువ ను వెడల్పు చేయు కార్యక్రమం వేగవంతం చేయనున్నారు.. ఇందుకు మెగా ఇంజనీరింగ్ సంస్థ(మెయిల్), విపిఆర్ ఇన్ఫ్ర సంస్థ తగు ఏర్పాట్లు చేసుకుంటూ యుద్ధ ప్రాతిపదికన పనులు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

అనధికార లేఔట్లపై అహుడ ఉక్కుపాదం

- చైర్మన్ టిసి వరుణ్ ఆదేశాలతో కదిలిన అధికార యంత్రాంగం

- మూడు లే అవుట్ లలో సరిహద్దు రాళ్లు తొలగింపు... కఠిన ఆదేశాలు జారీ... స్పందించకపోతే భారీ జరిమానా...

అనధికార లేఅవుట్లను తొలగిస్తున్న అహుడా అధికారులు

అనంతపురం వైద్యం, మార్చి 7 ప్రభాతవార్త

అనంతపురం హిందూపురం డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో అనధికార లేఔట్లపై అహుడ చైర్మన్ టి సి వరుణ్ కన్నెర్ర చేశారు. ఫిబ్రవరి 25వ తేదీన అహుడ అధికారులతో స్థానిక కార్యాలయంలో సమావేశం నిర్వహించి, అక్రమంగా వేసిన లేఅవుట్లుపై చర్యలు తీసుకోవాలని చైర్మన్ టిసి వరుణ్ ఆదేశించిన విషయం విధితమే. చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్పర్సన్ శివ నారాయణ శర్మ ఆదేశాల మేరకు ఏర్పాటైన రెండు ఎన్ఫోర్స్మెంట్ బృందాలు అక్రమ లేఅవుట్ల సంబంధిత పంచాయతీ అధికారులను సమన్వయ పరుచుకొని పై చర్యలకు ఉపక్రమించాయి. అందులో భాగంగా శుక్రవారం కందుకూరు ఎంఐజి లేఅవుట్ తూర్పు, దక్షిణ బాగన వేసిన రెండు అక్రమ లేఔట్లు, రామినేపల్లి లో వేసిన మరో అక్రమ లేఅవుట్ లో అహుడ ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున, సిబ్బందితో కలిసి సరిహద్దు రాళ్లను, కాంపౌండ్ ఫెన్సింగ్ లను తొలగించారు. అక్రమ లేఔట్ లు వేసిన ఎస్ వి ఆర్ ఎస్, హెచ్ జె ఇన్ఫ్రా యజమానులకు వెంటనే అహూడ నుండి లేఅవుట్ అనుమతులు పొందాలని తాఖీదులు జారీ చేశారు. ఎవరైనా గాని అనుమతులు తీసుకోని పక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఆదేశాల మేరకు అలాంటి లేఅవుట్లను పూర్తిగా తొలగించి భారీ జరిమానాలు కూడా విధిస్తామని ప్లానింగ్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ.. అహుడ పరిధిలో సామాన్య ప్రజలకు కనీస వసతులు కల్పించకుండా మభ్యపెడుతూ ఇబ్బందిని కలగజేస్తూ వెలిసే అక్రమ లేఔట్లకు ఆస్కారమే లేదన్నారు. తాము ఏర్పాటు చేసిన రెండు ఎన్ఫోర్స్మెంట్ బృందాలు అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ పరిధిలో విస్తృతంగా పర్యటించి ఎక్కడ అక్రమ లేఅవుట్లు వేసిన వాటిని తొలగించడంతోపాటు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు లేఅవుట్ లు వేయాలన్న తప్పకుండా అహుడ అనుమతి తీసుకోవాలని చైర్మన్ టిసి వరుణ్ స్పష్టం చేశారు. అనుమతులు తీసుకోని లేఅవుట్ లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయకుండా ఆయా సబ్ రిజిస్టర్లకు అహుడ తరపున లేఖలు ఇస్తూ అక్కడి పంచాయతీ సెక్రటరీలకు ఎలాంటి అనుమతులు ఇవ్వరాదని కఠిన ఆదేశాలు జారీ చేస్తామని తెలియజేసారు.

రాక్రీట్ సంస్థ అవినీతిని తేల్చండి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే పరిటాల సునీత - తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై విజిలెన్స్ ఎంక్వైరీ త్వరితగతిన పూర్తి చేయండి

అనంతపురం, మార్చి 7, ప్రభాతవార్త బ్యూరో

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి సంబంధించిన రాక్రీట్ సంస్థ పేదల ఇళ్ల నిర్మాణంలో చేసిన అవినీతిపై విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో ప్రస్తావించారు. శుక్రవారం జరిగిన సమావేశాల్లో ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో జరిగిన అవినీతి గురించి మాట్లాడారు. నేను తోపును అని చెప్పుకొనే రాప్తాడు మాజీ ఎమ్మెల్యే రాక్రీట్ సంస్థ పేరుతో చేసిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావన్నారు. రాక్రీట్ సంస్థ ద్వారా 50వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టి ఇసుక, సిమెంట్, ఐరన్ ఇతర వాటిల్లో వందల కోట్లు దోపిడీ చేశారన్నారు. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే కాకుండా వైయస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని గృహ నిర్మాణ పనుల్లో అక్రమాలు జరిగాయన్నారు. వేల సంఖ్యలో ఇళ్లు నిర్మించామని గొప్పలు చెబుతున్న ఈ తోపు సంస్థ నిర్మించింది వందల సంఖ్యలో మాత్రమేనన్నారు. రాక్రీట్ సంస్థ అవినీతిని గమనించి వారు నిర్మిస్తున్న 13వేల ఇళ్లను గత ప్రభుత్వంలోనే రద్దు చేశారన్నారు. ఒక్కో ఇల్లు పునాది స్థాయి వరకు నిర్మించాక.. మొదటి విడతగా రూ.60 వేలు చెల్లించాలనే విషయాన్ని పక్కనపెట్టి ఆయా జిల్లాల్లో రాక్రీట్ సంస్థకు మాత్రం ఇళ్లు పూర్తయినట్టు అధికారులు కాగితాల్లో చూపించి కోట్లలో బిల్లులు చెల్లించారన్నారు. కొన్ని చోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేయడంతో పాటు ఒకే పేరుతో పదుల సంఖ్యలో ఇళ్లు తీసుకున్నారన్నారు. దీనిపై మేము ముఖ్యమంత్రి చంద్రబాబుగారితో పాటు సంబంధిత శాఖ మంత్రికి ఆధారాలతో సహా ఫిర్యాదులు చేయగా.. విజిలెన్స్ ఎంక్వైరీకి ప్రభుత్వం ఆదేశించిందన్నారు. విజిలెన్స్ విచారణ వేగంగా జరిపి కోట్లలో అవినీతికి పాల్పడిన రాక్రీట్ సంస్థ నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని కోరారు. గతంలో ప్రకాష్ రెడ్డి అక్రమాల మీద హౌసింగ్ అధికారులు ఒక నివేదిక సిద్ధం చేయగా అది బయటకు రాకుండా అధికారం అండతో తొక్కి పెట్టారన్నారు. ఆ నివేదికను కూడా తీసుకుంటే రాక్రీట్ అక్రమాలు పూర్తి స్థాయిలో బయటకొస్తాయన్నారు. ప్రకాష్ రెడ్డి అక్రమాలు ఇక్కడితో ఆగడం లేదని.. ఇళ్ళు నిర్మించడానికి వేరే రాష్ట్రం నుంచి వచ్చిన సబ్ కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా బెదిరించి వారి కార్మికులను బంధించిన గొప్ప చరిత్ర ఆయనకే దక్కుతుందన్నారు. లబ్ధిదారుల జాబితా తీసుకుని.. వారికి ఇళ్లు దక్కాయా లేదా అన్నది కూడా పరిశీలించాలని సభ ద్వారా కోరారు. ఈ అవినీతి అక్రమాల వల్ల ఆరు సంవత్సరాలుగా సొంతింటి కళను నెరవేర్చుకోలేని పేదలకు న్యాయం చేయాలని గృహ నిర్మాణశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునిత

రాయలసీమ పట్ల చిత్తశుద్ధి ఉంటే హంద్రీనీవాను వెడల్పు చేయండి 4

సవాళ్లను ఎదుర్కోవాలంటే ధైర్యమే ఊపిరిగా సాగాలి : జిల్లా ఎస్పీ వి.రత్న >>

ఉమ్మడి జిల్లాలో ముమ్మరంగా పెట్రోల్ బంకులపై విజిలెన్స్ దాడి

- పలు పెట్రోల్ బంకుల్లో అవినీతి జరిగినట్లు గుర్తించిన విజిలెన్స్ అధికారులు

- ఒక్కొక్క పెట్రోల్ బంకులో డీజిల్‌పై 25 లక్షలు,పెట్రోల్‌పై 30 లక్షలు అవినీతి - విజిలెన్స్ ఎస్‌పి వై.బి.డి.పి.టి.ఏ ప్రసాద్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారులు

అనంతపురం కలెక్టరేట్ మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరంగా పెట్రోల్ బంకులపై తనిఖీలు చేసి అవినీతిని వెలికి తీశామని విజిలెన్స్ ఎస్‌పి వై.బి.పి.టి.ఏ. ప్రసాద్ తెలిపారు. విజిలెన్స్ అధికారులు సిబ్బంది మరియు లీగల్ మెట్రాలజీ అధికారులు సంయుక్తంగా అనంతపురము మరియు శ్రీసత్యసాయి జిల్లాల్లో మొత్తం 08 పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించగా అందులో 3 పెట్రోల్ బంకుల్లో అవకతవకలు జరిగినట్లు గుర్తించామని తెలియజేశారు. శుక్రవారం అవినీతి జరిగిన బళ్లారి రోడ్డులోని విజయ ఫిల్లింగ్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో వారు పలు అంశాలను వెల్లడించారు. సోములదొడ్డి గ్రామం పంచాయతీ పరిధిలోని జయలక్ష్మి ఆటో కేర్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, ఆత్మకూరు మండలం సనప గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ అండ్ సన్స్ పెట్రోల్ బంక్ భారత్ పెట్రోలియం, అనంతపురం నగరంలోని బళ్లారి రోడ్డు నందు ఉన్న విజయ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంకులో తనిఖీలు నిర్వహించగా అవినీతి తేలడంతో మూడు పెట్రోల్ బంకులను సీజ్ చేశామని విజిలెన్స్ ఎస్‌పి ప్రసాద్ తెలిపారు. పెట్రోల్ రీడింగ్ కోసం ఏర్పాటు చేసిన మదర్ బోర్డ్ నందు ట్యాంపరింగ్ చిప్ అమర్చి భారీ ఎత్తున అవినీతి చేశారన్నారు. ఒక్కొక్క పెట్రోల్ బంక్ నుండి డీజిల్‌పై 25 లక్షలు. పెట్రోల్‌పై 30 లక్షల దాకా అవినీతి సొమ్ము నిలువ చేసుకున్నారు. ఈ మదర్ బోర్డులో ప్రోగ్రాం చేసిన చిప్పును డి యు రిమోట్ ద్వారా ఆన్ ఆఫ్ చేస్తూ పుల్లింగ్ చేసే బాయ్స్ ఆపరేట్ చేసేవారు. లూజుగా బాటిల్స్ పెట్రోల్ నింపినప్పుడు ఒక రకము బండిలో నింపినప్పుడు మరో రకముగా రిమోట్‌తో ఆపరేట్ చేసేవారు. ఈ విధంగా ఆపరేట్ చేస్తున్న సమయంలో ఒక్క లీటర్ డీజిల్ పైన 60 ఎం.ఎల్ డీజల్ ను మిగిల్చేవారు, ఒక లీటర్ పెట్రోల్ పైన 100 ఎంఎల్ పెట్రోలు మిగులుబాటు అయ్యే విధంగా ఆపరేట్ చేసి వినియోగదారులకు కుచ్చుటోపి పెడుతున్నారని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. విజిలెన్స్ అధికారుల దాడులలో అవినీతి బయటికి వచ్చేవరకు లీగల్ మెట్రాలజీ అధికారులు అవినీతిలో ఉండిపోయారు. జిల్లా కేంద్రంలో కొలతలు తూనికలు నిత్యం పరిశీలించిన అధికారులు సరైన సమయంలో సరైన పద్ధతిలో తనిఖీలు చేయక ఆయా వ్యాపారస్తుల యూనియన్లతో కుమ్మక్కై కొలతలు తూనికల విభాగంలో అవినీతితో నిండిపోయారు. ఇది జగమెరిగిన సత్యం.ఎన్నిసార్లు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు ఏమి చర్యలు తీసుకుంటున్నారో తెలియదు. వీరిలో మార్పు రాదు. ఇప్పటికీ తూనికలు కొలతల వ్యాపారుల దుకాణాల్లో నామమాత్ర తనిఖీలు చేస్తూ పబ్బం గడుపుతున్నారు. ఇప్పటికైనా లీగల్ మెట్రాలజీ అధికారులు అవినీతి నిద్రలో నుండి మేల్కొని తమ విలువైన సమయాన్ని వినియోగించి తనిఖీలు ముమ్మరం చేసి ప్రజలకు న్యాయం చేస్తారని పలువురు కోరుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెట్రోల్ బంకుల యాజమాన్యాలు, చిప్పు అమర్చిన టెక్నీషియన్లపై కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

కన్నుల పండువగా పీఠాధిపతుల అడ్డపల్లకీ మహోత్సవం

-పురవీధుల గుండా అడ్డపల్లకీలో ఊరేగిన పీఠాధిపతి చెన్నబసవరాజేంద్ర మహాస్వామి

-వేలాదిగా హాజరైన భక్తజనం -ప్రత్యేకాకర్షణగా నిలిచిన మఠం ఏనుగు గజలక్ష్మి

-దారిపోడవునా పీఠాధిపతుల ఆశీర్వాదాలు పొంది ప్రసాదాలందుకున్న భక్తులు

- ఉత్సవంలో ఉత్తరాధికారి కరిబసవరాజేంద్రస్వామి, సహాయ కమీషనర్ కె.రాణి

పల్లకీ ఉత్సవంలో పాల్గొన్న ఉత్తరాధికారి కరిబసవరాజేంద్ర మహాస్వామి, కళ్యాణిస్వామి, సహాయ సమీషనర్ కె.రాణి, వీరశైవ సమాజ పెద్దలు

పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి కాలికి గండపెండేరం తొడుగుతున్న సహాయ కమీషనర్ కె.రాణి

పల్లకీలో ఊరేగుతున్న పీఠాధిపతి చెన్నబసవరాజేంద్రస్వామి

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలతోపాటు కర్నాటకలోనూ ప్రసిద్ధి చెందిన ఉరవకొండ పట్టణంలోని గవిమఠ సంస్థానం 8వ పీఠాధిపతులు జగద్గురు చెన్నబసవరాజేంద్ర మహాస్వాముల అడ్డపల్లకీ ఉత్సవం స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పాల్గుణ శుద్ధ అష్టమి శుక్రవారం వడ్డేర్ల సంఘం సేవలో భాగంగా కన్నుల పండువగా జరిగింది. ఈనెల 4వ తేది నుండి ప్రారంభమైన చ ంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అనాధిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం పీఠాధిపతులు మండల పరిధిలోని బూగదవి గ్రామంలో గురువారం రాత్రి విడిది చేయగా శుక్రవారం అక్కడ పూజా కార్యక్రమాలు ముగించుకొని స్థానిక వెలిగొండ రస్తా వద్దనున్న విడిది మఠానికి చేరుకోగా ఘనంగా స్వాగతం లభించింది. సహాయ కమీషనర్ కె.రాణి ఆధ్వర్యంలో ఉత్తరాధికారి కరిబసవరాజేంద్ర మహాస్వామి, ఆదోని చౌకీ మఠం కళ్యాణిస్వామి, సిద్దగంగ మఠ శాఖామఠం అరుడూరు మఠం చెన్నబసవస్వామి, ఏజెంటు పి.రాజన్నగౌడ్, అర్చకుడు విరుపాక్షి, వీరశైవ సమాజ పెద్దలు తదితరులు పీఠాధిపతికి పాదపూజ నిర్వహించి హారతులు పట్టారు. అనంతరం పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో పీఠాధిపతులు ఆశీనులుకాగా సహాయ కమీషనర్ కె.రాణి ఆయన కాలికి గండపెండేరాన్ని తొడిగి ఆశీర్వచనాలు పొందారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ గజలక్ష్మి (మఠం ఏనుగు) ముందు నడుస్తుండగా అడ్డపల్లకీ గ్రామోత్సవం గాంధీబజార్, చాబాల రోడ్డు గుండా వైభవంగా కొనసాగింది. దారి పొడువునా బాణా సంచా పేల్చుతూ భక్తులు పూలజల్లులు కురుపించగా పీఠాధిపతులను దర్శించుకొని అనేక మంది ఆశీస్సులు పొందారు. వీరభద్రుడి వేషదారుల నృత్యాలు, వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారుల నృత్యాలు, డోలు, డప్పు, చెక్కభజన కళాకారుల ప్రదర్శనలు, గజలక్ష్మి గ్రామోత్సవంలో ప్రత్యేకంగా ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వీరశైవ సంక్షేమ సమాజం బాధ్యులు, మఠం సిబ్బంది పాల్గొనగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ పి.జనార్ధననాయుడు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

వీరభద్రుడు నృత్యం చేస్తున్న దృశ్యం

ఆ సీటీవో పోస్టు నాకొద్దు బాబోయ్ ?

- ఇటీవల ఓ సర్కిల్ సీటీవో సస్పెన్షన్

- ఆ సీటీవో ఇన్‌చార్జ్ బాధ్యతలు ఓ అధికారికి అప్పగింత

- ఆ అధికారికి ఇష్టంలేకున్నా బలవంతంగా జాయిన్ చేయించిన వైనం

- అయితే కొన్ని రోజులకే ఆ బాధ్యతలు వద్దంటున్న ఆ అధికారి

- ఉన్నతాధికారులకు పెద్ద తలనొప్పిగా మారిన ఆ సర్కిల్ వ్యవహారం

- ఇది వాణిజ్య పన్నుల శాఖలోని తాజా పరిస్థితి

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

ఇటీవల సస్పెండ్ అయిన ఆ సర్కిల్ సీటీవో ఇన్‌చార్జ్ బాధ్యతలను మరొక అధికారికి అప్పగించారు. అయితే ఆ అధికారి తనకు ఆ బాధ్యతలు నాకొద్దు బాబోయ్ అంటున్నట్లు ఆ శాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది. దీంతో ఆ సర్కిల్ వ్యవహారం ఉన్నతాధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది.

అనంతపురం డివిజన్ వాణిజ్య పన్నుల శాఖలో గత నెలలో ఓ సీటీవో సస్పెండ్ అయ్యారు. ఆ సీటీవో ఇన్‌చార్జ్ బాధ్యతలను జిల్లా కార్యాలయంలో పనిచేసే ఓ అధికారికి అప్పగిస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఆయన ఆ సర్కిల్ సీటీవో బాధ్యతలు స్వీకరిస్తే అనవరంగా ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని భావింతి తాను జాయిన్ కానని ఉన్నతాధికారులకు తెగేసిచెప్పినట్లు సమాచారం. అయితే అతి త్వరలోనే ఆ సర్కిల్‌కు రెగ్యులర్ సీటీవో వస్తారని, అప్పటి వరకు పని చేయాలని ఉన్నతాధికారులు సర్దిచెప్పడంతో ఆయన కమిషనర్ ఉత్తర్వులు వచ్చిన రెండు మూడు రోజుల తర్వాత ఇన్‌చార్జ్ సీటీవోగా బాధ్యతలు స్వీకరించారు. అయితే జిల్లా కార్యాలయం నుండి ఆ సర్కిల్‌కు వెళ్లడానికి రెండు గంటలు, రావడానికి రెండు గంటల రవాణా సమయం పడుతోంది. అందులోనూ మార్చి నెలాఖర్ కావడంతో రెవెన్యూ టార్గెట్ సాధించడానికి ఉన్నతాధికారులు ఒత్తిడి ఉంటుందని , అందులోను ఆ సర్కిల్‌లో పనిచేస్తున్న క్రింద స్థాయి ఉద్యోగుల మధ్య వర్గ పోరు, ఒక వైపు జిల్లా కార్యాలయంలో పోస్టు బాధ్యతలు, మరొ పక్క సీటీవో ఇన్‌ఛార్జ్ బాధ్యతలు నిర్వహించడం చాలా కష్టమని భావించి...ఆ సీటీవో పోస్టు నాకొద్దు బాబోయ్ అంటున్నట్లు ఆ శాఖ ఉద్యోగులు ద్వారా అందిన సమాచారం. రెండు రోజుల క్రితం వరకు ఆయన అసంతృప్తితోనే ఉన్నట్లు తెలిసింది. ఆ అధికారి ఇన్‌ఛార్జ్ సీటీవో బాధ్యతలు వద్దు అంటే ఇంకెవరికి బాధ్యతలు అప్పగించాలో తెలియక ఉన్నతాధికారులు తల పీకుంటున్నారు. ప్రస్తుతానికి ఆ ఇన్‌చార్జ్ సీటీవోకే ఉన్నతాధికారులు సర్దిచెప్పినట్లు తెలిసింది. దీనికి తోడుగా ఆ సర్కిల్‌లో తాజాగా ఇన్‌చార్జ్ డీసీటీవోలుగా బాధ్యతలు తీసుకున్న అధికారులు కూడా అక్కడ అయిష్టంతో పనిచేస్తున్నట్లు తెలిసింది. ఏ క్షణం ఏమి జరుగుతుందో తెలియక ఆ సర్కిల్ వ్యవహారం ఉన్నతాధికారులకు పెద్ద తలనొప్పిగా మారింది. అయితే ఆ తలనొప్పిని ఉన్నతాధికారులు ఏ విధంగా తగ్గించుకుంటారన్నది తెలియాల్సి వుంది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్

ర్యాలీ ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్

హిందూపురం టౌన్ మార్చి 07 ప్రభాతవార్త

మహిళలు అని రంగాల్లోనూ రాణించాలని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ కుమార్ అన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం హిందూపురం పట్టణంలో మెప్మా, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన టూ కే రన్ ను జెండా ఊపి మున్సిపల్ చైర్మన్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో హిందూపురం డి.ఎస్.పి మహేష్, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, రెండవ పట్టణ సిఐ కరీం, ఐసిడిఎస్ సిడిపిఓ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహళ్లి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో మహిళలను చైతన్య పరుస్తూ సాధికారత పెంచాలనే ఉద్దేశంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు నేటి సమాజంలో మహిళలు పురుషుల కన్నా అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉన్నారని తెలిపారు.

గుండుమలకి ఎమ్మెల్సీ పదవి రావాలని ప్రత్యేక పూజలు

శ్రీఆంజనేయస్వామి, శ్రీగంగ పూజమ్మ దేవాలయంలో పూజలు చేయిస్తున్న తేదేపా నాయకులు

మడకశిర మార్చి 07 ప్రభాతవార్త

తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మడకశిర నియోజకవర్గ ఇంఛార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి శాసనసభ్యులు ఎంఎస్.రాజు సహకారంతో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ పదవి రావాలని తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం మిట్టబండ శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో మరియు శ్రీగంగ పూజమ్మ దేవాలయాలలో తేదేపా నాయకులు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మీనారాయణ, మీడియా కోఆర్డినేటర్ బేగార్లపల్లి రవి, మాలేరొప్పం నాగరాజు, పాండురంగప్ప, చిన్నప్ప, నాయక్, నాగేంద్ర, గోపాల్, చిక్కన్న మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మండలం బలిజ సంఘం అధ్యక్షుని అశ్వతప్ప

సోమందేపల్లి మార్చి 7 ప్రభాతవార్త

సోమందేపల్లి మండల శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి బలిజ సంగం అధ్యక్షుడిగా పొత్తాలం అశ్వతప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో బలిజ కులస్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా అశ్వత్థు ఎన్నుకున్నారు. ఈ ఎంపికలో పాల్గొన్న వారిలో పులివెందుల నారాయణస్వామి, జవాజి రమేష్, కడపల్లి కళ్యాణ్, చింతలప్ప, ఎల్ఐసి గంగాధర్, కొత్తపల్లి రంగా, కొత్తపల్లి భీమప్ప, గుడిపల్లి రంగప్ప, రమణప్ప, ఓబుల దేవరపల్లి నాగభూషణ, పాత్రికేయులు కావేరి ఆదినారాయణ మనం, సాయి ప్రసాద్ అనంతభూమి, శ్రీనివాసులు ప్రజాశక్తి, కుమార్ కొత్తపల్లి తదితరులు ఉన్నారు

బాలికల హైస్కూల్లో మహిళా దినోత్సవం

సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ అధికారులు

గోరంట్ల మార్చి 7 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గోరంట్ల బాలికల ఉన్నత పాఠశాలలో సూపర్వైజర్ అయ్యగారి రజిత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ సమాజం నిర్మాణం అత్యంత కీలక బాధ్యత మహిళలదే గృహిణిగా తల్లిగా అక్కగా చెల్లి తనదైన పాత్రను పోషిస్తున్న మహిళలు ఎప్పుడూ సమయస్ఫూర్తిగా దూసుకుపోతున్న కూడా ఎక్కడో ఒకచోట సమానత్వం కోసం పోరాటం చెయ్యాల్సి వస్తుంది. ఆ అవసరాన్ని విద్య విజ్ఞానంతో పరిష్కారం దిశగా మన అడుగులువేసి సాదించవచ్చు. ముఖ్యంగా ఇప్పటికీ బాల్యవివాహాలు జరుగుతుండడంతో అన్ని విధాలుగా నష్టపోతున్నాము వాటి మన బాధ్యతగా పిల్లల్లో తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించడం మన స్థాయిలో మనవంతు కృషి చెయ్యాలన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో రాజేశ్వరి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ మహిళల్లో చైతన్యాన్ని కలిగించడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నామని బాలికలు హక్కులు బాధ్యతలు గురించి పోక్సో చట్టం మహిళల చట్టాలు గురించి తెలియజేసారు.కార్యక్రమంలో హెచ్ ఎమ్ మాధవీలత , ఎమ్ ఎల్ హెచ్ వి శ్రావణి, టీచర్స్, గోరంట్ల, బూదిలి, పాలసముద్రం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడు తల్లి మృతి నివాళులర్పించిన దీపిక

నివాళి అర్పిస్తున్న దీపిక

హిందూపురం మార్చి 07 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ మండలం మిట్టమీద పల్లికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు కడపల పురుషోత్తంరెడ్డి తల్లి హనుమక్క అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న హిందూపురం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక గ్రామానికి వెళ్లి ఆమె భౌతికాయానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. అదేవిధంగా హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఇన్చార్జ్ సడ్లపల్లి శబరీష్ రెడ్డి సతీమణి స్వాతి అనారోగ్యానికి గురైంది దీంతో శుక్రవారం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో వైసీపీ మీడియా కోఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు మహేష్ గౌడ్, కవిత రెడ్డి, వార్డు ఇన్చార్జ్ శ్రీనాథ్, కృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, గంగిరెడ్డి, అంజన రెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంట పొలాల్లో జాయింట్ కలెక్టర్

వరి పంటను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్.

గోరంట్ల మార్చి 7 ప్రభాతవార్త

గోరంట్ల మండలం తిప్పారాజుపల్లి గ్రామాలలో రబీ 202425 ఈ క్రాప్ (పంట నమోదు) మీద జాయింట్ కలెక్టర్ వారు తనిఖీ చేయడం జరిగినది. ఈ తనిఖీలలో భాగంగా తిప్పారాజుపల్లి గ్రామంలో ని రైతు నరసింహ రెడ్డి, ఖాతా నెం:1422, సర్వే నెం.558 లో వేసిన వరి పంట వివరాలను తనిఖీ చేయడం జరిగినది. అలానే జాయింట్ కలెక్టర్ ఈ క్రాప్ బుకింగ్ విధానం మరియు పంట దిగుబడి వివరాలు రైతును అడిగి తెలుసుకున్నారు.ఈ పర్యవేక్షణలో భాగంగా హిందూపురం వ్యవసాయ శాఖ అల్తాఫ్ అలీ ఖాన్, గోరంట్ల తహశీల్దార్ మారుతి , మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ, ఆర్ ఎస్ కె సహాయకులు, వీఆర్వోలు సర్వేయర్స్, రైతులు పాల్గొన్నారు.

రీ సర్వేను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

రీ సర్వేను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టక్ అభిషేక్‌కుమార్

చిలమత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త

చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి, మొరసలపల్లి మరియు సోమగట్ట గ్రామాల్లో రబీ ఈ క్రాప్, (పంట నమోదు), కానుగమాకులపల్లిలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా దేమకేతేపల్లి గ్రామంలో అంజినప్ప సర్వే నెం.2405 లో వేసిన వరి పంట వివరాలను తనిఖీ చేయడం జరిగినది. తర్వాత మొరసలపల్లి గ్రామంలో శ్రీనివాసరెడ్డి సర్వే నెం.2594లో వేసిన ఉల్లి పంట వివరాలు అలానే సోమగట్ట గ్రామంలో వెంకటరెడ్డి సర్వే నెం.461 లో వేసిన మొక్కజొన్న పంట వివరాలను తనిఖీ చేశారు. ఆయా రైతులతో ఈ క్రాప్ బుకింగ్ విధానం మరియు పంట దిగుబడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే చిలమత్తూరు మండలం కానుగమాకులపల్లిలో జరుగుతున్న రీసర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా రీసర్వే పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం ఏడిఏ అల్తాఫ్ అలీఖాన్, చిలమత్తూరు తహశీల్దార్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, మండల సర్వేయర్ కోదండపాణి, విఆర్ఒలు,, గ్రామ సర్వేయర్లు, ఆర్ఎస్‌కె సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

ప్రమాదానికి గురి అయిన కారు దృశ్యం

అమరాపురం మార్చి 7 ప్రభాతవార్త

అమరాపురం టిడిపి మండల కన్వీనర్ గణేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు నిద్ర గట్ట అలుగుండేగౌడ్ ,నిద్ర గట్ట జయప్ప, కెంకెర బూత్ కన్వీనర్ లింగేగౌడ్ లు పనుల నిమిత్తం మడకశిర వెళ్లి తిరుగు ప్రయాణంలో అమరాపురం తహసిల్దార్ కార్యాలయం సమీపంలో టిడిపి కన్వీనర్ కారు ముందు చక్రం బర్స్ట్ కావడంతో ప్రక్కలోని గుంతలోకి దూసుకెళ్లింది. అయితే అదృష్టవశాత్తు మట్టి దిబ్బ ఉండడంతో ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్నారు. ఇందులో అలుగుండేగౌడు, జయప్ప,లింగేగౌడ్ లకు చిన్నపాటి మూగ దెబ్బలు తగలడంతో సమీపంలో ని గుండేగౌడ ఆసుపత్రి నందు ప్రథమచికిత్స పొందారు. సంఘటన సమాచారం అందడంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామిలు చరవాణి ద్వారా ప్రమాద సమాచారాన్ని, ఆరోగ్య పరిస్థితులపై వాకబు చేశారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన తెలుసుకున్న మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మైనార్టీ సెల్ కార్యదర్శి దాదా పీర్, యువ నాయకుడు శివకుమార్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెన్నప్ప, టిడిపి నాయకులు మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మంజునాథ్ యాదవ్ చంద్రశేఖర్ గౌడ్, శివరం పంచాయతీ టీడీపీ కన్వీనర్ ప్రభాకర్ తదితరులు పరామర్శించారు. సంఘటన స్థలాన్ని ఏఎస్ఐ రామాంజనేయులు పరిశీలించారు.

ప్రారంభమైన ఆంజినేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న తిమ్మాపురం గ్రామస్తులు

రామగిరి, మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆంజినేయస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు శుక్రవారం గణపతి పూజతో ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగపూజ, గోపూజ, గురుప్రార్థన, యోగశాల ప్రవేశం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా ధ్వజస్తంభ ప్రతిష్టాన కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి, గ్రామస్తులు, సమీప గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా శనివారం హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించి 9న విగ్రహ ప్రతిష్టాపన జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

దివ్యాంగురాలు పట్ల వ్యక్తి అసభ్య ప్రవర్తన

దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు

ఉరవకొండ మార్చి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన యువతి పట్ల అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అసభ్యకరంగా ప్రవర్తించినట్లు తెలిసింది. యువతి అరుపులు, కేకలు పెట్టడంతో గమనించిన గ్రామస్తులు సదరు వ్యక్తిని పట్టుకొని చితకబాది పోలీసులకు అప్పగించారు. పోలీసులు గ్రామానికి వెళ్లి ఘటనపై విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేయాల్సి ఉంది.

క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించండి

ఆర్డీఓలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

అధికారుల ఉద్దేశించి ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆయా డివిజన్లో ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు చాంబర్ నందు రెవెన్యూ డివిజన్లో అధికారులతో నియోజకవర్గాల విజన్ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా నియోజకవర్గానికి సంబంధించిన విజన్ ప్రణాళికలను, రాబోయే ఐదు సంవత్సరాలలో నియోజకవర్గంలో ఎలా అభివృద్ధి చేయాలి ఏ విధంగా ప్రణాళికలు అమలు చేయాలి, ప్రతికూల అంశాలు సానుకూల అంశాలపై సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఆయా నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపించుటకు స్థల సేకరణ కార్యక్రమం వేగవంతం చేయాలి మీ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో చర్చించి, కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయడానికి సలహాలు మరియు మార్గదర్శకాలను తీసుకోవాలి తెలిపారు. సోలార్ పార్కు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, అన్ని నియోజకవర్గాలలో వ్యవసాయ అనుబంధ రంగాలకు, పారిశ్రామిక, టూరిజం సర్క్యూట్ సంబంధించిన పి పి టి ద్వారా పరిశీలించారు. జిల్లాలోని గిరిజనుల కాలనీలకు రోడ్డు కనెక్టివిటీ ఉండే విధంగా పనులు చేపట్టాలని అందుకు మండలాల వారిగా, గ్రామాల వారీగా గిరిజనుల కాలనీ జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, కదిరి ఆర్డీవో శర్మ, పెనుగొండ ఆర్డీవో ఆనంద్, మడకశిర నియోజకవర్గ ప్రత్యేక అధికారి మరియు డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి సుధాకర్ రెడ్డి, డిఇఓ కిష్టప్ప, సిపిఓ విజయ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఈ మురళీమోహన్, ఎండోమెంట్ అధికారి నరసింహ రాజు, జిల్లా టూరిజం అధికారి జయశంకర్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం రోజున"ప్రేరణ సఖి" ప్రశంశాపత్రం అందుకోనున్న మహిళా గ్రూపు సభ్యురాలు...!

ధర్మవరం, మార్చి 7, ప్రభాతవార్త

డ్రెస్ కోడ్ ను జ్యోతమ్మకు అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

ధర్మవరం మున్సిపాలిటీలోని మెప్మా మహిళాసం ఘాలకు సంబంధించిన సాయి నగర్ శారదాంబ మహిళా పొదుపు సంఘం సభ్యురాలు జ్యోతమ్మ "ప్రేరణ సఖి" ప్రశంశా పత్రాన్ని అందుకోన్నుదని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జ్యోతమ్మ తోలుబొమ్మలుతయారీ రంగంలోను, పారిశ్రామక వేత్తగాను మంచి ప్రతిభకనబరచినందుకు మిషనరీ డైరెక్టర్, మెప్మా గుంటూరు వారు ప్రేరణ సఖికి ద్వారా సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఎంపికలో మున్సిపాలిటీ స్థాయిలో ఎంపికైందని, ఆమెకు శనివారం పుట్టపర్తిలో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రేరణ సఖి ప్రశంశాపత్రం అందజేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. దీంతో కమిషనర్ జ్యోతమ్మకు డ్రెస్ కోడ్ ని అందజేశారు.

రాయితీపై గడ్డి విత్తనాలు

రైతులకు గడ్డి విత్తనాలు అందజేస్తున్న ఏడి శ్రీనివాసులు

బత్తలపల్లి, మార్చి 7 ప్రభాతవార్త

పాడి పరిశ్రమ ను ప్రోత్సహించేందుకు, వేసవిలో పాడి పశువుల కు పచ్చిమేపు లభించే విదంగా ప్రభుత్వం రాయితీ పై గడ్డి విత్తనాలు అందిస్తోందని స్థానిక పశువైద్యశాల ఏడి శ్రీనివాసులు, వైద్యాధికారి గుర్నాథ్ రెడ్డిలు తెలిపారు, శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వేసవిలో రైతులు పచ్చి పశుగ్రాస కొరత ఎదుర్కొంటారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తోందన్నారు. ఈ గడ్డి విత్తనాలు స్థానిక పశువైద్యాశాలతో పాటు డి.చెర్లోపల్లి పశువైద్యాశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ రాయితీ పోను రైతు వాటా గా ఒక్క కిలో కు 23 రూపాయలు చెల్లించాలన్నారు. సి ఎస్ హెచ్ 24 మల్టీ కట్ రకం విత్తనాలు ఉన్నాయని, పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

చోరీ కేసులో మూడేళ్ల జైలు శిక్ష

తీర్పు వెల్లడించిన జడ్జి కే.రాకేష్

పుట్టపర్తి టౌన్, మార్చి7, ప్రభాతవార్త

తాళం వేసిన యిళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీకి పాల్పడిన కేసులో నేరం నిరూపితం కావడం తో ముద్దాయికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కే.రాకేష్ శుక్రవారం తీర్పును వెల్లడించారు. ధర్మవరం మండలం ఉప్పునేసినపల్లి గ్రామానికి చెందిన భీమనేని అమరనాథ్ నాయుడు బుక్కపట్నం పోలీసు స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇల్లను లక్ష్యంగా చేసుకొని పక్క ప్రణాళికతో తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు.చోరీపై క్రైమ్ నంబర్ 128/2020, 196/2020 క్రింద రెండు కేసులను బుక్కపట్నం పోలీసులు భీమనేని అమరనాథ్ నాయుడు పై నమోదు చేశారు.కేసు విచారణ లో ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ రాజేంద్ర ప్రసాద్ వాదనలు వినిపించారు. నేరం రుజువు చేయడం లో పోలీసులు సమగ్రదర్యాప్తు ద్వారా ముద్దాయినేరం చేశారనే బలమైన సాక్ష్యములను కోర్టు ముంగిట నిరూపించడంతో పుట్టపర్తి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే.రాకేష్ రెండు చోరీ కేసుల లోనూ వేర్వేరుగా ముద్దాయి అమరనాథ్ నాయుడు కు మూడేళ్ల జైలు శిక్ష, 500 జరిణామా విధిస్తూ శుక్రవారం తీర్పు వెల్లడించారు.ఒక వేళ జరినామా చెల్లించని పక్షం లో మరో 15 రోజులు అదనంగా జైలు శిక్ష అనుభవించాలని తీర్పు లో వెల్లడి చేసారు.కాగా భీమనేని అమర్నాథ్ నాయుడు అక్టోబర్ 25, 2021 సంవత్సరం నుండి జ్యుడీషియల్ రిమాండ్ లో కొనసాగుతుండడం విశేషం.నేరం నిరూపించడంలో బుక్కపట్నం కోర్టు కానిస్టేబుల్స్ పెద్దిరెడ్డి, కొండారెడ్డి పనితీరును క్రిమినల్ క్లర్క్ మంజునాథ్ విధి నిర్వహణను ఏపిపి రాజేంద్రప్రసాద్ అభినందించారు.

టైలరింగ్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

అమరాపురం మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని బీసీ, ఈబీసీ ,రెడ్డి, కమ్మ ,క్షత్రియ వైశ్య ,బ్రాహ్మణ, కాపు బలజ తదితర కులాలకు చెందిన మహిళలు వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టైలరింగ్ పై మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. కావున ఆసక్తి గల 18 నుంచి50 సంవత్సరంలోపు మహిళలు ఓబి ఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు

10న మండల సర్వసభ్య సమావేశం

రామగిరి, మార్చి 7 ప్రభాతవార్త

మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 10న నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం రామగిరి ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, జడ్పిటిసి, సర్పంచులు, మండల అధికారులు హాజరు కావాలన్నారు.

నైపుణ్యం మెరుగుపరుచుకుని మంచి సేవలు అందించండి

- రాయలసీమ రీజియన్ ఇన్చార్జి హోంగార్డ్స్ కమాండెంట్ యమ్.మహేష్ కుమార్

హోంగార్డును ఉద్దేశించి ప్రసంగిస్తున్న కమాండెంట్ మహేష్

పుట్టపర్తి, మార్చ్ 7, ప్రభాతవార్త

విధుల్లో నైపుణ్యాలు మెరుగు పరుచుకుని ప్రజలకు మంచి సేవలు అందించాలని రాయలసీమ రీజియన్ ఇన్చార్జి హోంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని హోంగార్డ్స్ ఈరోజు పరేడ్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమాండెంట్ ముఖ్య అతిథిగా పాల్గొని పరేడ్ తనిఖీ చేశారు. అనంతరం హోంగార్డ్స్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హోంగార్డ్స్ ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ఆరోగ్యాంగా ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించడానికి వీలవుతుందన్నారు.. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచుకోవాలని, పలు మెళకువలు సూచించారు. అదేవిధంగా ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్ లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య వస్తే సబ్ డివిజన్ ఇంచార్జీ ల ద్వారా పరిష్కారం పొందాలని, లేదా ఆర్ఐ సమస్యను తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు. అనంతరం విధి నిర్వహణలో మంచి ప్రతిభ కనబరిచిన హోంగార్డు లకు ప్రశంస పత్రాలు అందజేశారు. అనంతరం దర్బార్ నిర్వహించి హోంగార్డుల సమస్యలు, సాదక బాధకాలు తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ వి రత్న దృష్టికి తీసికెళ్లి సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు,ఆర్ ఐ లు మహేష్ ,వలి, ఆర్ ఎస్ ఐ వీరన్న ,ప్రదీప్ సింగ్, మరియు హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

రైతు సంఘం నాయకులు

మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ధర్మవరం, మార్చి7,ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాన్ని మానుకోవాలని, రైతులసమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 10న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, జిల్లా ప్రదానకార్యదర్శి మహదేవలు పిలుపు నిచ్చారు. ఈ మేరకు వారు స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం లో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంపట్ల నిర్లక్ష్యం వహిస్తోం. దన్నారు. రైతులు అనేక సమస్యలు సతమతమవుతుంటే వారి సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తోందన్నారు. ప్రదానంగా రైతులు పండించిన అన్నిపంటలకు గిట్టుబాటుధర, బీమా సౌకర్యం కల్పించాలని, హాంద్రీనీవా కాలువను వెడల్పు చేస్తూ అన్ని చెరువులకు నీటిసరఫరా చేయాలని, కరెంటు ఒకేసారి పగలు ఇవ్వాసనలి, స్మార్ట్‌మీటర్లు బిగించకుండా చర్యలు తీసుకోవాలని తదితర సమస్యలపై కలెక్టరేట్ను ముట్టడించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మారుతి, నాయకులు ఎన్జెబ్బాషా, ఎల్ ఆదినారాయణ పాల్గొన్నారు.

వాహనం ఢీకొనడంతో విద్యార్థినీ మృతి

కొత్తచెరువు మార్చి 7 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల పరిధిలోని బండ్లపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది పోలీసులు అందించిన సమాచారం మేరకు బండ్లపల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ కుమార్తె ర

03ATP07_03ATP07.qxd 07-03-2025 PM 11:17 Page 1

చాలీచాలని బోజనంతో ఆర్దాకలితో అలమటిస్తున్న విద్యార్థులు

- విద్యార్థుల కడుపుకొడుతున్న మద్యాహ్నా బోజన పథకం నిర్వాహకులు - ఒకానొకరోజు విద్యార్థులకు బిస్కెట్లను అందజేసిన హిందీ టీచర్ - పామిడి 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాగోతం

పామిడి, మార్చి 07 ప్రభాతవార్త

మద్యాహ్నా బోజన పథకం నిర్వాహకులు చాలీచాలని బోజనాన్ని వడ్డిస్తూ విద్యార్థుల కడుపుకొడుతుండటంతో వారంతా ఆర్దాకలితో అలమటిస్తున్న వైనం పట్టణంలోని 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న విలేకరులు శుక్రవారం పాఠశాలను సందర్శించి విద్యార్థుల వద్ద ఆరా తీయగా గత కొన్నిరోజులుగా ఇలాంటి తంతు జరుగుతోందని తెలియజేయటంతో విద్యార్థులకు చాలీచాలని బోజనం వడ్డిస్తున్నారన్న అసలు విషయం బహిర్గతమైంది.

ఒకానొకరోజు హిందీ టీచర్ బిస్కెట్లను అందజేసినట్లు అక్కడి సిబ్బంది విద్యార్థుల ద్వార తెలుసుకున్న విలేకరులు ఆక్కడే పాఠశాల హెచ్ఎం శ్యామలను అలాంటిదేమీ లేదని విద్యార్థుకు అడిగినంత బోజనం వడ్డిస్తున్నారని ఇప్పటివరకూ ఇక్కడినుండే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బోజనం అందజేశామని బుకాయించటం గమనార్హం. విద్యార్థులకు చాలీచాలని బోజనాన్ని వడ్డిస్తుండటం ద్వార వారం తా అర్దాక లితో అలమటిస్తున్న విషయం వాస్తవమే అయినప్పటికీ పాఠశాల హెచ్ఎం శ్యామల మద్యాహ్నా బోజన ఏజెన్సీ నిర్వాహకులను వెనుకేసుకు రావటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందని వలువురు వాఖ్యానిస్తుండటం గమనించదగ్గ విషయం. విద్యార్థులకు సరిపడ బోజనాన్ని అందించి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించినప్పుడే ఉపాధ్యాయ సిబ్బంది బోధిస్తున్న విద్యను వారంతా ఆకలింపు చేసుకుని జరుగబోయే పరీక్షల్లో మంచి ఉత్తీర్ణతను సాధిస్తారన్నది జగమెరిగిన సత్యం అన్నది పలువురి వాధన. మద్యాహ్నా బోజన పథకం (జగ నన్న గోరుముద్ద పథకం)ను ఇటీ వల డొక్కా సీతమ్మ మద్యా హ్నా బడి పథకంగా మార్చిన ఎన్డీఏ ప్రభుత్వం పథకాన్ని ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న తరుణంలో అధికార యం త్రాంగం పర్యవేక్షణను మరువ టం ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థు లకు చాలీచాలని బోజనాన్ని వడ్డిస్తు ండట ంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగా రు తోందని పలువరు వాఖ్యాని స్తుండటం కొసమె రుపు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి 5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మద్యాహ్నా బోజన పథకం నిర్వాహణను పర్యవేక్షిస్తూ విద్యార్థులకు సరిపడ నాణ్యమైన బోజనం అందించటానికి కృషి చేస్తూనే విద్యార్థుకు చాలీచాలని బోజనాన్ని వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు, నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున హెచ్ఎం పై చర్యలు తీసుకుంటూ మరోసారి ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనావుంది. ఈవిషయమై ఎంఈఓ జయానాయక్‌ను వివరణ కోరగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

5వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇదే.

బిసి నేతపై అగ్రవర్ణాల దౌర్జన్యం - మీడియాతో దాసగానిపల్లి కుళ్లాయప్ప

అనంతపురం కల్చరల్, మార్చి 7 ప్రభాతవార్త

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు పూర్తయినా నేటికీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలను అగ్రవర్ణాలు ఇంకా అణగదొక్కుతూనే ఉన్నారని, రాజకీయంగా ఓ బిసి నేత ఎదుగుతుంటే ఓర్వలేని ఇద్దరు అగ్రవర్ణాలు దౌర్జన్యం చేస్తూ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసగానిపల్లి కుళ్లాయప్ప వాపోయారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలవుతోందని, అయితే బడుగు బలమీన వర్గాలకు న్యాయం జరగడం లేదన్నారు. సరైన స్వేచ్ఛ కూడా లేదన్నారు. ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండల ఎంపిపిపై రెండు, మూడు నెలలుగా రాజకీయ అరాచక శక్తులు ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ధర్మవరం నియోజకవర్గంలోనే ముదిగుబ్బ మండలం పెద్దదని, 90 గ్రామాలున్నాయన్నారు. అలాంటి మండలానికి బిసి ఎంపిపిగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యలపై మాట్లాడే వ్యక్తి అన్నారు. అలా ంటి వ్యక్తి గిరిజన భూములు లాక్కున్నారని, కబ్జాలు చేశాడం టూ కొంత మంది ఆయనపై దాడి చేయడమే కాకుండా, వారంతకు వారే చొక్కాలు చించుకుని తిరిగి కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదినారాయణ యాదవ్‌పై చేస్తున్న దాడు లు, కుట్రలు, కుతంత్రాలు ఆపక పోతే ఖచ్చితంగా ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ బిఏసి, ఎస్సీ జన సంఘం తరపున ఉద్యమించి మీ అవినీతి అక్రమాలు బయట పెడుతామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న దాసగానిపల్లి కుళ్లాయప్ప

హిందువులపై దాడి జరిగితే ఇక సహించం

అనంతపురం కల్చరల్, మార్చి 7 ప్రభాతవార్త

ప్రతిరోజు ఎక్కడో ఒకచోట హిందువులపై దాడి జరుగుతూ ఉన్నాయి, రథోత్సవ కార్యక్రమాలలో కూడా జరగడం దాడులు జరిగితే హైందవ జాతికి ఎంతో అవమానం. ఇకపై సహించబోమని విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య పేర్కొన్నారు. శుక్రవారం నగరం లోని విశ్వ హిందూ పరిషత్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన రాయచోటి నందు వీరభద్ర స్వామి పార్వేట ఉత్సవంలో హిందువులపై అన్య మతస్తులు దాడి హిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయి. రథోత్సవం అంటేనే మేళ్ల తాళాలు ఊరేగింపులతో జరిగే కార్యక్రమం అలాంటి కార్యక్రమాలకు అడ్డు తగిలి దాడి చేయడం హిందువులను భయ భ్రాంతులను గురిచేయడం చాలా దురదృష్టకరమన్నారు. గతంలో అయ్యప్ప స్వామి ఫార్వేట కార్యక్రమంలో కూడా ఇలాగే జరగడం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహ రించడమే కాకుండా హిందువుల పైనే కేసులు పెట్టి, అన్య మతస్థులకు నామమాత్రపు కేసులతో విడుదల చేయడం, మహిళలు చిన్నపిల్లలు అని చూడకుండా వారిపై లారీ చార్జి చేయడం వెనుక అక్కడ ఉ న్న ఎస్ఐ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హిందువులపై పెట్టిన కేసులను ఉపసంహరించాలని, హైందవుల పై దాడి జరిగితే భవిష్యత్తులో సహించే ప్రసక్తే లేదన్నారు. ఈ దాడికి హిందువులందరూ ఐక్యతగా ఉండి హైందవ సంప్రదాయాల్లో కాపా డాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి విశ్వనాథ రెడ్డి, ఉపాధ్యక్షులు కోనేటి రమణ బాబు, సహకార్యదర్శి కిషోర్ కుమార్ నాయుడు, సోమశేఖర్, చంద్రధర్, వెంకటరాముడు, సురేంద్ర బాబు తదితర విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు

ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించి 12వ పిఆర్‌సి వేయాలి

-ఎస్‌సి, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక జయరాం

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల సమస్యల పరిష్కారం చేయలేదని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు కటిక జయరాం శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి నేతలు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. ఇంత వరకు 12 పిఆర్‌సి కమిటీని నియమించాలని ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఒక డిఏ కూడ ప్రకటించలేదని వెంటనే రెండు డిఎలు ప్రకటించాలని, పెండింగ్ బకాయిలు త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు సిపియస్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు త్వరగా చెల్లించాలని పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు త్వరగా చెల్లించాలని అన్నారు. యస్‌సి, ఎస్‌టి ఉద్యోగులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజారమేష్, ఉపాధ్యక్షులు సునీల్‌కు మార్, లక్ష్మి నారాయణ, సునీల్‌కుమార్, ప్రకాష్‌బాబు, హొన్నూరప్ప, సూర్యనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఎస్‌వవి డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి అన్నారు. స్థానిక ఎస్‌వి డిగ్రీ కళాశాలలో శుక్రవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహిళలు చదువుకుంటే పిల్లలను, తన ఇంటిని సక్రమంగా తీర్చి దిద్దుతారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉంటున్నారని, వారిని అందరూ గౌరవించాలని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన డా.సియల్‌ఆర్.దివ్య అబ్సిట్రీషియన్ అండ్ గైనకాలజిస్ట్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్త్రీలు నేడు అన్ని రంగాల్లోనూ ముందున్నారని ఈ సంఖ్య మరింత పెరగాలని ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ముందు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.విప్రసాద్ మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు, ఐక్యూ ఏసి కోఆర్డినే టర్ ఏ.శ్రీనా థ్, మహిళా సాధ కారత విభాగం కోఆర్డినేటర్ ఎస్.నజ్మా బేగం, అధ్యాపకులు ఎన్.లావణ్య, పవన్‌కుమార్, ఎస్.రిజ్వానా బేగం, లక్ష్మి రంగమ్మ, నాగ లక్ష్మి, దివ్య, భవ్య, జాహ్నవి, ఎం.రిజ్వానా, ఆశా జ్యోతి, ప్రీతి, నాగ ప్రతిమ, మలిహ, రచేల్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తున్న దృశ్యం

మెగా డీఎస్సీ పరీక్షలకు ఆన్‌లైన్ ఉచిత శిక్షణ

పదో తేదీ నుండి దరఖాస్తులు స్వీకరణ - బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ బి.సుమన జయంతి

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం బీసీ స్టడీ సర్కిల్‌లో మెగా డీఎస్సీ పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు డైరెక్టర్ బి.సుమన జయంతి శుక్రవారం ఒక ప్రటకనలో తెలిపారు. టెట్ పరీక్షలో అర్హత సాధించిన అనంతపురం జిల్లా అభ్యర్థులకు మాత్రమే బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డీఎస్సీ పరీక్షల కోసం ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. టెట్ ఉత్తీర్ణులైన వారు దరఖాస్తులకు అర్హులని, టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుతుందన్నారు. ఈ శిక్షణ కోసం ఈనెల 10వ తేదీ నుండి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మెగా డీఎస్సీ ఆన్‌లైన్ ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేయాలనుకునే అభ్యర్థులు టెట్ పరీక్షల్లో అర్హత సాధించిన మార్కుల పత్రం, కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసి దరఖాస్తులను అనంతపురంలో కలెక్టరేట్ పక్కన ఉన్న బీసీ స్టడీ సర్కి ల్‌లో అందజేయాలన్నారు. మరిన్ని వివరాలకు నేరు గా బీసీ స్టడీ సర్కిల్ లేదా ఫోన్ నెంః 08554 -275575లకు సంప్రదించాలని కోరారు.

డైరెక్టర్ బి.సుమన జయంతి

వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో మహిళా దినోత్సవం వేడుకలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

నగరంలోని వాణిజ్య పన్ నుల శాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏపి వాణిజ్య పన్నుల శాఖ సర్వీసెస్ అసోసి యేషన్ అనంతపురం డివిజన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ జాయింట్ కమిషనర్ శేషాద్రి, డిప్యూటీ కమిషనర్ ముఖ్య అతిథులుగా హాజరై మహిళా ఉద్యోగులతో కలిసి కేకు కట్ చేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మహిళా ఉద్యోగులతో కలిసి సహం పక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సీటీవోలు, డీసీటీవోలు, ఏసీటీవోలు, మేనేజర్ సంజీవరెడ్డి, సిబ్బంది, ఆసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

కేకు కట్ చేస్తున్న జేసీ శేషాద్రి

అంతర్జాతీయ మహిళా దినోత్సవం, సంగీత విభావరి

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

నగరంలోని పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి ఆధ్వర్యంలో మార్చి 8వ తేదిన శుక్రవారం సాయంత్రం 5:30 గంటలకు అనంతపురం క్లబ్‌లో మహిళా దినోత్సవం, సంగీత విభావరిని నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల గురించి సురేష్‌బాబు, వి.మారుతి ప్రసాద్‌నాయుడులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నగరంలో వివిధ రంగాలలో పేదలకు, విద్యార్థులకు సేసవ చేస్తున్న మహిళలకు, కళాకారిణిలకు ఆత్మీయ సన్మానం చేస్తున్నా మహిళలకు, కళాకారిణిలకు ఆత్మీయ సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. కావున నగరంలోని కళాకారుల, పురజనులు, కళాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాకు ఎంతో సహకరిస్తున్న అనంతపురం క్లబ్ సెక్రెటరీ, పాలక వర్గ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కసిరెడ్డి సూర్యనారాయణ, ఆదినారాయణ, సర్దార్ బాబు, రమణయ్య, శ్రీనివాసులు, పెద్దన్న, వలి, విజయరామయ్య, జ్యోతిలు పాల్గొన్నారు.

వైకుంఠం ప్రభాకర్ చౌదరికి ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వాలి

- దళిత ప్రజా సంఘాల, బిసి, ఎస్టీ, మైనార్టీ జేఏసి తీర్మానం

అనంతపురం అర్బన్, మార్చి 7 ప్రభాతవార్త

.ప్రజా నేత అనంత నగర ప్రగతి సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడ్డ స్వభావం గల వ్యక్తి, ప్రజల చేత శబాష్ అని మెచ్చుకున్న నిస్వార్థ నాయకుడు అనంత ప్రజల అభిమాన నాయకుడు అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలుగుదేశం పార్టీకి, అనంతపురం మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్గేయా అనంతపురం నగరానికి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని దళిత ప్రజా సంఘాల ఎస్టీ, బిసి, మైనార్టీ, జేఏసి తీర్మానం చేసి ముఖ్యమంత్రికి పంపించారు. శుక్రవారం దళిత ప్రజా సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. ప్రభాకర్ చౌదరి తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసిన నిజమైన ప్రజా నేత అని పేర్కొన్నారు. ఆయన రాజకీయ జీవితం పార్టీ ప్రగతికే ప్రజా సంక్షేమానికి అంకితమైందని పార్టీకి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ధైర్యంగా నిలబడిక ఆర్యకర్తగా తోడుగా ఉన్నారని క ష్ట కాలంలో పార్టీని ముందుకు నడిపిన ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం వల్ల తగిన గుర్తింపు లభించినట్లు అవుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ దౌర్జన్యాలకు భయపడకుండా పార్టీ సిద్దాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి విశేష క ృషి చేశారన్నారు. అనంతరం చిర్రోళ్ల రామాంజినేయులు మాట్లాడుతూ.. అనంతపురం నగరాభివృద్ధికి మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి వసతి పార్కుల అభివృద్ధి, పేదలకు విద్య, వైద్య సేవల కల్పన కోసం నిరంతరం కృషి చేశార న్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పి ంచేలా ప్రణాళికలు రూపొందించారని పేర్కొ న్నారు. 2024 ఎన్నికల్లో కార్యకర్తలకు నూతన ఉత్సాహాన్ని ఇచ్చి, పార్టీ నాయకులు సమన్వయ పరిచి బలమైన వ్యూహాలను రచించి ఎన్డీఏ కూటమి విజయం కోసం అహ ర్నిశలు కష్టపడి తెలుగుదేశం విజయా నికి కారకులు అయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ నైతిక విలువలను రూ పొందించేలా తన రాజకీయ జీవితాన్ని కొనసాగించారన్నారు. అవినీతి రహిత రాజకీ య నాయకుడిగా ప్రజల్లో గుర్తింపు పొందా రన్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీగా అవకాశమిస్తే అనంత పురం అభివృద్ధి కొత్త దశకు చేరుతుందన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి వైకుంఠ ప్రభాకర్ చౌదరి కి ఎమ్మెల్సీ అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు బిసి, ఎస్టీ, మైనార్టీ జేఏసి, గిరిజన బహుజన సంఘాల, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థి సంఘాలు, మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైకుంఠం ప్రభాకర్ చౌదరి

బైపాస్ కాలువ పనులకు నిధులు విడుదల చేయండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త

తరిమెల బైపాస్ కాలువ పనులకు నిధులు విడుదల చేయి ంచి సలకం చెరువు, తిమ్మరా యల చెరువులలో నీరు నిల్వ ఉండేలా చూడాలని, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండ లప రిధిలోని సలకం చెరువు గ్రామం లో సిపిఐ నూతన గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 30 సంవత్సరాలుగా సలకం చెరువులోని తిమ్మరాయుని చెరువులో నీరు లేక లోతట్టు ప్రాంతం కంప చెట్లతో నిండిపోయిందన్నారు. ఆయకట్టు దాదాపు 500 ఎకరాలు బీడు భూములుగా వెలవెలబోతున్నాయన్నారు. కావున తరిమెల బైపాస్ కెనాల్ కాలువ నుంచి సలకం చెరువు వరకు బైపాస్ కెనాల్ కాలువ మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని కోరారు. అనంతరం సిపిఐ నూతన గ్రామ శాఖ కార్యదర్శి కోనప్ప, సహాయ కార్యదర్శిగా కుళ్లాయప్ప, 11 మంది గ్రామ కమిటీ సభ్యులుగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, భయన్న, రంగయ్య, లక్ష్మి, కుళ్లాయప్ప, రాజేశ్వరి, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ఉపాధిహామీ పనుల పరిశీలన

శింగనమల, మార్చి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం డ్వామా పిడి సలీమ్‌బాషా పరిశీలించారు. ఇందులో భాగంగా మస్టర్‌ను తనిఖీ చేశారు. అనం తరం కూలీలు చేస్తున్న ఫారం పాండ్లను పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం తొందరగా పనులకు వచ్చి ఎండ ఎక్కువ కాకుండానే పనులు పూర్తి చేసుకోవా లన్నారు. ఫారం పాండ్లు పనులు చేయడం వల్ల వర్షాలు కురిసినప్పుడు నీరు నిల్వ నిలవడంతోపాటు భూమిలోకి నీరు ఇంకే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏపిఓ శ్రీదేవి, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మస్టరులు పరిశీలిస్తున్న డ్వామా పిడి సలీమ్ బాషా

యాదవులకు రాయలసీమలో ఎమ్మెల్సీ స్థానం కల్పించాలి

ఉమ్మడి జిల్లా యాదవ సంఘం నాయకుల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన యాదవ కులంలో రాయలసీమలో 52 నియోజకవర్గాల్లో ఎక్కడా కూడా రాజకీయంగా ప్రాతినిధ్యం కల్పించ లేద ంటూ అనంతపురం ఉమ్మడి జిల్లా యాదవ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో దాదాపు 10 లక్షలపైచిలుకు జనాభా కలిగి ఉన్నామని అందుకోసం అనంతపురం జిల్లాలో ఎమ్మెల్సీ స్థానం యాదవులకు కేటాయి ంచాలని ప్రభు త్వాన్ని విన్నవించారు. రాయలసీమలో ఉమ్మడి జిల్లా అనంతపురం గుండు మల తిప్పేస్వామికి కేటాయించాలని పెద్ద ఎత్తున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా మన్నారు. సుమచి స్థానం కల్పించకపోతే రాబోయే ఎన్ని కల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు యాదవుల కు రాజకీయ ప్రాధాన్యం కల్పిస్తామిన చంద్రబాబు నాయుడు లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పుడు నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా యాదవ సంఘం నాయకులు

కర్ణాటక మద్యం స్వాధీనం

అనంతపురం వైద్యం, మార్చి 7 ప్రభాతవార్త

కర్ణాటక నుండి అక్రమంగా మధ్యాహ్నం తరలించి అనంతపురం జిల్లాలో విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి వద్ద ఉన్న బిజెపి కొట్టాలలో 732 కర్ణాటక రాష్ట్రానికి చెందిన హైవార్డ్స్ విస్కీ 90 టెట్రా ప్యాకెట్లను అనంతపురం జిల్లా ప్రొడ్యూబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు అనధికారమధ్యం అమ్ముతున్న 5గురు వ్యక్తులతో పాటు,2 ద్విచక్ర వాహనాలు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ దాడుల్లో జయనాథ్ రెడ్డి ఎస్సైలు రాజేంద్రప్రసాద్, కృష్ణారెడ్డి, జయ నరసింహ, జాకీర్ హుస్సేన్, మరియు హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబు ల్ భీమేష్ మరియు నాగలింగ ఇతరులు పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న కర్ణాటక మద్యం)

ప్రజల నిర్ణయం లేకుండా సెల్ టవర్ ఏర్పాటు చేయం.

ఎంపిడిఓ దివాకర్,ఈఓఆర్‌డి వెంకటనాయుడు,కార్యదర్శి హిదయతుల్లా.

అనంతపురం రూరల్, మార్చి 07 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీ సియోన్‌పురంలో స్థానిక ప్రజల నిర్ణయం లేకుండా ఇక్కడ ఎటువంటీ సెల్ టవర్ ఏర్పాటు చేయమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్, ఈఓఆర్‌డి వెంకటనాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పం చాయితీ కార్యదర్శి యు.హి దయతుల్లా ప్రజలకు తెలియ జేశారు. శుక్రవారం సియోన్ పురం సమీపంలోని కాలనీలో అక్కడ నివాసించే ప్రజలకు వ్యతిరేకంగా ఒక ప్రైవేట్ సెల్ కంపెనీ వారు టవర్ ఏర్పాటు చేస్తుండంతో ప్రజలు జిల్లా అధికారులకు,కోర్టును సంప్రదించడంతో కోర్టు,జిల్లా అధికారులు సెల్ టవర్ ఏర్పాటుపై స్థానిక ప్రజల అభిప్రాయా లను తెలుసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి,పంచాయితీ కార్యదర్శిని అదేశించడంతో కోర్టు,జిల్లా అధికారులు ఆదేశాల మేరకు సియోన్‌పురంలో స్థానిక ప్రజలతో వారు సెల్ టవర్ ప్రతినిధులతో కలసి సమావేశం నిర్వహించి ప్రజల అభిప్రాయాలను కోరడంతో అక్కడి ప్రజలం దరు ఒకే మాటపై ఉండి ఎట్టి పరిస్థితు లోను ఇక్కడ సెల్ టవర్ ఏర్పాటు చేయకుడదని అధికారులకు తెలియజేయడంతో అధికారులు తప్పకుండా మీ అభిప్రాయాలను కోర్టు,జిల్లా అధికారులకు తెలియజేసి ఇక్కడ మీ నిర్ణయం లేకుండా ఏటువంటీ సెల్ టవర్ ఏర్పాటు చేయమని స్థానిక ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ3 కార్యదర్శి పవన్‌కు మార్,సెల్ టవర్ ప్రతినిధులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ ఏర్పాటుపై ప్రజలతో

ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం వైద్యం మార్చి 07 ప్రభాతవార్త

ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ జన ఔషధ దివాస్ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం అనంతపురం పట్టణంలోని 2వ రోడ్డులో నిర్వహించిన ప్రధానమంత్రి జన ఔషధ దివాస్ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రం ద్వారా దేశంలోనూ, రాష్ట్రాల్లో ఉండేటువంటి పేదలకు మరియు ప్రజలందరికీ తక్కువ ధరలో మందులు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ప్రజల్లో నిత్యం అవసరమైనటువంటి మంచి బ్రాండెడ్ కంపెనీ ల ద్వారా తయారుచేసినవి ప్రజలకు ప్రధానమంత్రి జన ఔషద కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని, వీటిని మరింత విస్తృత చేయాలని తెలియజేశారు. ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రం మందుల షాప్ లలో తక్కువ ధరకు మంచి బ్రాండ్ మందులను అందజేస్తారని, సాధారణంగా బీపీ, షుగర్ ఉన్నవారికి ఇతర షాపుల్లో నాలుగైదు వేల రూపాయలు అయ్యే మందులు, జన ఔషధ కేంద్రంలో 500 రూపాయలతో సరిపోతు ందని ప్రజలు తెలియజ ేశారని తెలిపారు. ఈ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ ం ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని కొంతమంది తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యం మరియు విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. తర్వాత జన ఔషధ దివాస్ రోజు సందర్భంగా కేక్ ని ఎంపీ కట్ చేశారు. ఈ కార్యక్ర మంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా డ్రగ్స్ ఎడి రమేష్ రెడ్డి, డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్ ఈఓ గంగాధర్ ఇతర వైద్య శాఖ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ

మహిళలను గౌరవించాలి లింగ సమానత్వం మన ధ్యేయం

అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రారంభ వేడుకలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు

అనంతపురం వైద్యం మార్చి 7 ప్రభాతవార్త

మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించి లింగ సమానత్వం ధ్యేయంగా పనిచేయాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు పేర్కొన్నారు.నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా అనంతపురం మెడికల్ కళాశాలలో మహిళ డాక్టర్లు తో అత్యం త వైభవంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ అని, అమ్మకి ఉన్నంత ఓపిక ఈ ప్రపంచంలో ఏ ఒక్కరికి ఉండదని, ఎలాంటి కష్టాలు వచ్చినా ఎదుర్కొని పోరాడే తత్వాన్ని మన అమ్మ దగ్గర నుంచి మనం నేర్చుకుంటామని, అదే సహనాన్ని కళాశాలలో, ఆఫీసు ల్లో, మరింత ఓర్పుతో పనిచేసి ఆయా కళాశాలకు ఆఫీసులకు మంచి పేరు తీసుకురావడంలో మహిళల పాత్ర గౌరవప్రదమని తెలిపారు. ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించి, వారితో సంస్కారవంతంగా మెలగాలని, పని ప్రదేశాలలో మహిళల భద్రత కు , గౌరవానికి భంగం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు.ఏ దేశంలో మహిళలు గౌరవించబడతారు ఆ దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తర్వాత సీనియర్ మహిళా డాక్టర్లు వైస్ ప్రిన్సిపల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ బెనెడిక్ట్ కోయిలో , సర్వజన ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ సంధ్య, ఇతర సీనియర్ డాక్టర్లు డాక్టర్ సరళ, డాక్టర్ భవాని, డాక్టర్ మంజుల, తదితరులను శాలువా జ్ఞాపకలతో ప్రిన్సిపాల్ సత్కరించారు. కుమారి పరిణీత సాయి, కుమారి ఆదిరెడ్డి హాశ్వత మహాలక్ష్మి ప్రదర్శించిన కూచిపూడి అభినయం ఆకట్టుకుంది. డెర్మటాలజీ డాక్టర్ నిహారిక, పరిణిత సాయి ప్రదర్శించిన లఘు నాటిక మహిళ ఉద్యోగులను కన్నీళ్లు పెట్టించింది. ఆటల పాటలతో డాక్టర్లు ఉల్లాసంగా మహిళ దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ నిహారిక, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ మరియు డాక్టర్లు

మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం : జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

పుట్టపర్తి, మార్చి 7, ప్రభాతవార్త

జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న మహిళ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికైకై తన వంతుగా కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. శుక్రవారం ఏపీ జేఏసీ అమరావతి ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ ను కలిసి మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని దీనికై ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో " షీ " బాక్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కలెక్టరేట్ లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఎ.ఓ.) విభా గం వద్ద ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రపంచ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న "షి "బాక్స్ ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా షి బాక్స్ ఏర్పాటుకు సహకరించిన కలెక్టర్ కు జిల్లా జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం జేఏసీ నాయకులు మైనుద్దీన్ తదితరులు మాట్లాడుతూ ఏపీ జెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, మహిళా విభాగం రాష్ట్ర చైర్పర్సన్ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో మహిళ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే క్రమంలో ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో "షి" బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫిర్యాదులను "షి" బాక్స్ ద్వారా విన్నవించుకొను టకు అవకాశం ఉంటుందన్నా రు. తద్వారా ఆయా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగి నీల సమస్యలను పరిశీలించి ఆయా శాఖలు సత్వర సమస్య లు పరిష్కారానికి చర్యలు తీసుకొని మహిళా ఉద్యోగుల కు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ము ఖ్యంగా సదరు ఫిర్యాదు దారు రాలి యొక్క వివరాలు గోప్యంగా ఉండేందుకు వీలుం టుందని అందువల్ల అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేయుచున్న మహిళా ఉద్యో గులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఎం.విజయ భారతి , ఏపీ జెఎసి అమరావతి మహిళా ఛైర్పర్సన్ గారు , ఎస్. హెచ్.ఎం .మైనుద్దీన్ గారు, జి.వై.పపి రావు, జనరల్ సెక్రటరీ , మధు నాయక్ ,తిశిళిళీతి జిల్లా అధ్యక్షులు గీతాంజలి , సెక్రటరీ సుభాషిణి , డివిషనల్ సెక్రటరీ , రమా దేవి , జనరల్ సెక్రటరీ, ప్రభావతి , కో ఛైర్పర్సన్, ర మా దేవి ,కమ్యూనిటీ ఆర్గ నైజర్ మెప్మా , రుక్మిణి , ఆర్టీసీ కండక్టర్ అమీనా బాను తదితరులు హాజరైనారు

షి బాక్స్ ను అందిస్తున్న దృశ్యం

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఒకరికి 20 సంవత్సరాల జైలు శిక్ష... రూ 2 వేలు జరిమానా

- బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన ఫోక్సో కోర్టు జడ్జి

- దర్యాప్తు అధికారులను, స్పెషల్ పిపి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్ మార్చి 7 ప్రభాతవార్త

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన పోక్సో కేసులో వజ్రకరూరు మండలం వెంకటాంపల్లి పెద్ద తాండాకు చెందిన రమావత్ ధాక్యానాయక్‌కు 20 సంవత్స రాలు జైలు శిక్ష.. 2 వేల రూపాయల జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కోర్టు జడ్జి రాజ్యలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు. బాధితురాలికి 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారని జిల్లా ఎస్పి జగదీష్ తెలిపారు. 2019 మే 17 తేదీన ఓ మైనర్ బాలిక ను ధాక్యానాయక్ బలవంతంగా పొలంలోని చింత చెట్టు వద్దకు ఎత్తుకెళ్లాడు. అతని పంచెతో కాళ్లు చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారం చేశాడనే బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి వజ్రకరూర్ ఎస్ హెచ్ఓ ఇబ్రహీం కేసు నమోదు చేశాడు. అప్పటి గుంతకల్లు ఎస్‌డిపిఓ ఖాసిం సాబ్ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి అనంతపురం స్పెషల్ సెషన్స్ జడ్జి పోస్కో ట్రైల్ కాసెస్ కోర్టు అనంతపురం కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసును పూర్తి స్థాయిలో అన్ని కోణాల్లో విచారించిన జడ్జి రాజ్యలక్ష్మి నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష., 2 వేలు జరిమాన విధించడంతో పాటు బాధితురాలికి 5 లక్షల పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ కేసును స్పెషల్ పీపీ ఈశ్వరమ్మ ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు కోర్టు మానిటరింగ్ సిస్టం సీఐ వెంకటేష్ నాయక్, గుంతకల్ డీఎస్పి ఏ.శ్రీనివాస్, వజ్రకరూర్ ఎస్ఐ నాగస్వామి పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ ఏఎస్ఐ శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుళ్లు శ్రీనివాసులు, నాగార్జున, రజాక్‌లు సాక్షు లను సకాలంలో కోర్టులో హాజరు పరచి, నిందితునికి శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందరినీ ఎస్ పి అభినందించారు. ఎన్‌సిఆర్.బి అవా ర్డును ఐ.టి కోర్ టీం హెడ్ కానిస్టేబు ల్‌కు జిల్లా ఎస్పి పి.జగదీష్ చేతుల మీదు గా అందజేశారు. పోలీసుశాఖకు అత్యంత ఉపయుక్తమైన క్రైం క్రిమినల్ ట్రాకిం గ్ అండ్ నెట్ వర్కింగ్ సిస్టం ఇంటరాపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టం అప్లికేషన్‌లను సమర్థ వంతంగా వినియోగించుకోవడంతో జిల్లా ఐ.టి.కోర్ టీం విభాగంకు అవార్డు దక్కింది. నేషనల్ క్రైం రికార్డ్ బ్యురో ద్వారా వచ్చిన అవార్డును ఐ.టి కోర్ టీం హెడ్ కానిస్టేబుల్ సుకుమార్ బాబుకు జిల్లా ఎస్పి పి.జగదీష్ చేతుల మీదుగా అందజేశారు. ఐ.టి అప్లికేషన్లను సమర్థవం తంగా వినియోగించుకోవడం, డాటా ఎంట్రీ పక్కాగా నిర్వహించే వారికి రాష్ట్ర వ్యాప్తంగా 2 అవార్డులను ఇవ్వడం అనవాయితీగా వస్తోంది. కానిస్టేబు ల్ నుండీ ఏఎస్ఐ హోదా వరకు ఒకరికి, ఎస్ఐ ఆపై అధికారుల వరకు ఇంకొకరికి అవార్డులు ఇవ్వడంతో ఐ.టి కోర్ టీం హెడ్ కానిస్టేబుల్ సుకుమార్ బాబుకు దక్కింది. ఈ అవార్డును రాష్ట్ర డిజిపి కార్యాలయంలోని పి.సి.ఎస్ విభాగానికి పంపగా... అక్కడి నుండి జిల్లాకు రావడంతో ఎస్పి ఆ అవార్డును అందజేశారు.

అవార్డును అందచేస్తున్న ఎస్పి జగదీష్

"తుళువ వంశావళి" నరస నాయకుడు

చాళుక్య వంశ వారసుడా..!! ....చరిత్ర పరిశోధకుడు మైనాస్వామి

గోరంట్ల మార్చి 07 ప్రభాతవార్త

విజయనగర మహా సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజవంశాలు సంగమ,సాళువ,తుళువ,అరవీటి రాజ్యవశాలలో తుళువంశ రాజులకు దక్కిన ఖ్యాతి మరెవరికి దక్కలేదు. ఏ రాజ వంశం గురించి అంత ఎక్కువగా సమాచారం లభ్యం కాలేదు. కానీ తుళువ వంశ వివరాలు నాటి సాహిత్య గ్రంథాలు, శిలా శాసనాలు, తామ్ర శాసనాలు, కైఫియత్తుల ద్వారా తెలుస్తున్నాయి. వరాహపురాణం, సాళువాభ్యుదయం,ఆముక్త మాల్యద, మనుచరిత్ర, పారిజాతాపహరణం, అచ్యుతరాయాభ్యుదయం, వరద్నాబిక పరిణయం తదితర గ్రంథాల్లో తుళువ వంశ రాజుల చరిత్రను పేర్కొన్నారు. అదేవిధంగా తుళువ వీర నరసింహరాయల శాసనాల నుండి సదాశివరాయల కాలం వరకు రాసిన పలు శాసనాల్లో తుళువ వంశావళి ఉంది. ్నంది మల్లయ్యఘంట సింగయ్య జంటకవులు రాసిన ఖివరాహ పురాణంఖిలో తొలిసారిగా తుళువ వంశ ప్రశస్తి కనిపిస్తుంది. ఈశ్వర నాయక,నరసనాయక సాధించిన యుద్ధ విజయాల గురించి వివులంగా రాశారు.వీర నరసింహరాయల 1505 నాటి నగరిగెరె రాగి పలక శాస్నన తుళువ వంశావళి గురించి ఎంతో సమాచారాన్ని తెలుపుతున్నది. సామాన్య శకం 1509 లో పట్టాభిషిక్తుడైన శ్రీక్రిష్ణదేవరాయలు చెక్కించిన శిలాశాసనాల్లో, రాగి పలక శాసనాల్లో మరియు సమకాలీన సాహిత్యంలో చంద్రుడు, యయాతిదేవయాని,తుర్వసుడు వద్ద నుంచి తిమ్మభూపతి.. అచ్యుత దేవరాయల దాకా తుళువ వంశ రాజుల పేర్లనుపొందుపరచారు. హంపి విరూపాక్షాలయం మహా మండపం మరియు తూర్పు రాజగోపుర నిర్మాణాన్ని తెలియజేస్తూ రాయించిన రాతి శాసనంలో తుళు వంశావళి చాలా చక్కగా కనిపిస్తుంది. శ్రీక్రిష్ణదేవరాయల కాలంలో వచ్చిన సాహిత్యంలో తుళువ వంశ చరిత్ర పొందుపరచబడింది. వివిధ కాలాల్లో వెలువడిన సాహిత్యంలో, వివిధ సందర్భాల్లో రాజ్యమంతటా వెలసిన పలు శిలా శాసనాల్లో మరియు రాగిపలక శాసనాల్లో నిక్షిప్తమై ఉన్న తుళువంశ వివరాలు దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. తాము చంద్రవం శోద్భ వులమని, తుర్వసుని వారసుల మని నరస నాయకుని నుంచి సదాశి వరాయల వరకు అందరూ సగర్వంగా చెప్పుకొన్నారు. తుళు వంశం అనే పదం మొదటిసారిగా వరాహ పురాణంలో కనిపిస్తున్నది.

అంతేగాక వరాహ పురాణ కృతి భర్త నరస నాయకుడిని చాళుక్య నారాయణ బిరుదుతో సంబోధించింది. కర్ణాటకలోని తుళునాడుకు నరసనాయకుని పూర్వీకులైన తండ్రి తాతలైన ఈశ్వర తిమ్మ భూపతులకు ఎటువంటి సంబంధ బాంధవ్యాలు లేవు. తురువసు అనే పదం కాలక్రమంలో అపభ్రంశమై తులువసుగా మారి ఉండవచ్చు. ఆ తర్వాత తుళువ అయి ఉండవచ్చు. శ్రీక్రిష్ణదేవరాయల వారి పూర్వీకులు తుర్వసుని వారసులైన చంద్రవంశానికి చెందినవారు. యయాతి కుమారుడైన తుర్వసుని సంతతి వారమని క్రిష్ణరాయలకు ముందు తర్వాత రాజులు తెలియజేశారు. తిమ్మ భూపతి భార్య పేరు దేవకీదేవి.ఆమె పేరు మీద దేవికాపురం అనే పట్టణం అప్పట్లో వెలసింది.తమిళనాడు లోని తిరువణ్ణామలై సమీపంలో దేవికాపురం వుంది.దేవికాపురం లో తిమ్మ భూపతి నిర్మించిన దేవి దేవాలయంలోని ఒక స్తంభంలో తిమ్మ భూపతి శిల్పం కలదు.దేవకీదేవి బంధుగణం తిరువణ్ణామలై పరిసరాల్లో నేటికీ వున్నారు.తిమ్మభూపతి దేవకీదేవి సుపుత్రుడు ఈశ్వర నాయకుడు. ఈశ్వరనాయకునికి బుక్కాంబ గౌరాంబ ఇద్దరు భార్యలు.వారికి నరసింహ(నరస)తిమ్మ అని ఇద్దరు కుమారులు.నరస నృపతికి తిప్పాంబనాగలాంబఓబాంబ ముగ్గురు భార్యలు.తిప్పాంబ పుత్రుడు వీర నరంహదేవ రాయలు,నాగలాంబ కుమారుడు శ్రీ క్రిష్ణదేవ రాయలు,ఓబాంబ కొడుకులు రంగరాయలు మరియు అచ్యుతదేవ రాయలు. శ్రీ క్రిష్ణదేవ రాయల తల్లి నాగలాంబ సొంతూరు..తిరుపతి సమీపంలోని నాగలాపురం.శ్రీ క్రిష్ణదేవ రాయల సుపుత్రుడు తిరుమల దేవ మహా రాయలు(గోరంట్ల శాసనాలు 1524), రంగరాయల కుమారుడు సదాశివ దేవ మహా రాయలు.ఇవి స్థూలంగా విజయనగర సామ్రాజ్యాన్ని విజయ పథంలో నడిపించిన "తుళు వంశం" ప్రభువుల పేర్లు. గీ. తుళువాన్వయా గ్రణీ యీశ్వరుండు పూర్వ జన్మ తపఃఫలంబున2 గులంబు ధన్యత వహింప2 గన్నపుత్రకులలోన2 బ్రభుత గైకొని నరసింహ పార్థివుండు. 37 వరాహ పురాణంఖి లో పేర్కొన్న ఖిచాళుక్య నారాయణఖి బిరుదును బట్టి నరసనాయకుడు చాళుక్య వంశ వారసుడుగా భావించవలసి వస్తోందని తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న మైనాస్వామి.

రాయలసీమ పట్ల చిత్తశుద్ధి ఉంటే హంద్రీనీవాను వెడల్పు చేయండి

ఒక్కసారి లైనింగ్ పనులు చేస్తే ఆ తర్వాత వెడల్పు చేయడం అసాధ్యం - విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై 12న పోరుబాట వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ,మార్చి 7 ప్రభాతవార్త

రాయలసీమకు మేలు చేయాలి అన్న చిత్తశుద్ధి ఉంటే హంద్రీనీవా కాలువను వెడల్పు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ కరువుకు శాశ్వత పరిష్కారం చూపేందుకై రాయలసీమకు కృష్ణా జలాలను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 40 టీఎంసీల సామర్థంతో హంద్రీనీవా పనులు చేపట్టి పనులు ముమ్మరంగా చేపట్టడంతో 2012 నుంచి జీడిపల్లికి కృష్ణా జలాలు వస్తున్నాయన్నారు.హంద్రీనీవా కాలువను 3850 క్యూసెక్కుల సామర్థంతో తవ్వితే 2200 క్యూసెక్కులు మాత్రమే వస్తున్నాయని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా సామర్థ్యాన్ని 6300 క్యూసెక్కులకు నిర్ణయం తీసుకుని టెండర్లు కూడా జరిగాయన్నారు.అయితే 2024 ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అయ్యాక 6300 క్యూసెక్కులకు గానీ, అంతకంటే ఎక్కువకు గానీ చేస్తారనుకుంటే 3850 క్యూసెక్కులకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు.మరోవైపు గోదావరి జలాలను బెనకచెర్లకు తీసు కొచ్చి పోతిరెడ్డి ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తామనడం సంతో షమే కానీ బెనకచెర్ల నుంచి డైరెక్ట్‌గా అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీళ్లు రావని ,రాయలసీమలోని అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీళ్లు తీసుకెళ్లాల ంటే ఏకైక మార్గం హంద్రీనీవా మాత్రమే అన్నారు .హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీలు కాకుండా 70 నుంచి 80 టీఎంసీలకు వరకు తీసుకురావాలంటే తప్పక ండా వెడల్పు చేయా ల్సిం ద ేనని స్పష్టం చేశారు. మొదటి ఫేజ్‌లో 3850 క్యూసెక్కులకు చేస్తాం,రెండో ఫేజ్‌లో లైనింగ్ చేస్తాం అంటే ఈ ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో రాయలసీమ జిల్లాలకు నీరు ఎక్కువగా రావాలంటే హంద్రీ నీవాను వెడల్పు చేయాలి. గతంలో తుంగభద్ర డ్యాం నుంచి మన బార్డర్‌లోకి 106 కిలోమీటర్ల మేర లైనింగ్ చేయడం వల్ల నేడు హెచ్ఎల్‌సీ వెడల్పు చేసుకునే అవకాశం లేకుండాపోయిందని హంద్రీనీ వా విషయంలో అలా చేయొద్దని ఫస్ట్ ఫేజ్‌లో 3850 క్యూసెక్కులకు కాకుండా 10 వేల క్యూసెక్కులకు చేయండని సూచించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన అమ్మకు వందనం,నిరుద్యోగ భృతి, మెడికల్ కళాశాలల పూర్తి వంటి సమస్యలపై వైసీపీ ఆధ్వర్యంలో పోరుబాట చేపడతామని అందులో భాగంగా ఈ నెల 12న నగరంలోని జెడ్పి కార్యాలయం వద్ద ఉన్న మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కు వినతిపత్రం అందచేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గ సమన్వయకర్తలు,పార్టీ నేతలతో పాటు ప్రజలు తరలి రావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి.

సవాళ్లను ఎదుర్కోవాలంటే ధైర్యమే ఊపిరిగా సాగాలి : జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి (కల్చరల్), మార్చి 7, ప్రభాతవార్త

ఇంటా...బయట మహిళలకు నిత్యం అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, ఈ సవాళ్లను ఎదుర్కోవాలంటే మహిళలు ధైర్యమే ఊపిరిగా ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ వి.రత్న పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు విద్యార్థినీ ల చేత ర్యాలీ చేపట్టారు . స్టే కార్డ్స్ చేతపట్టి ర్యాలీగా వైజంక్షన్ లో మానవహారంగా ఏర్పడి మహిళా చట్టాలపై నినాదాలు చేశారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. విద్యార్థినిల చేత ప్రతిజ్ఞ చేయించిన జిల్లా ఎస్పీ గారు, ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చైతన్యవంతంగా నిర్వహిస్తున్నామ న్నారు. విద్యార్థినిలు, స్వచ్ఛంద సంస్థల మహిళలు, గ్రామీణ స్త్రీలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించామన్నారు. పోక్సో, సైబర్ నేరాలు, గృహహింస, లైంగిక వేధింపులు ఎదురైనప్పుడు చట్టపరంగా ఎలా ముందుకు వెళ్లాలో ప్రతి మహిళా తెలుసుకోవాలన్నారు. కూలి చేసుకునే మహిళ నుంచి ఉన్నత స్థాయి మహిళా అధికారి వరకు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని, వీటిని అధిగమించాలంటే ఆత్మస్థైర్యాన్ని, వృత్తి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. తమ కుటుంబాన్ని కాపాడుకుంటూ సమాజానికి దేశానికి తమవంతుగా కృషి చేయాల్సిన అవసరం ప్రతి మహిళపై ఉందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఓపెన్ హౌస్ లో ఆయుధాలపై అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఓపెన్ కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వహణలో వినియోగించే ఆయుధాలు సాంకేతిక పరికరాలను జిల్లా ఎస్పీ గారు ఒక్కొక్కటిగా విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజు ఉపయోగించే వి హెచ్ ఎఫ్ సెట్, సాంకేతికత పరికరాలు, కమ్యూనికేషన్ బాంబ్ టెన్షన్ డిస్పోజల్ సామాగ్రి వివిధ రకాల ఆయుధాలు పోలీసుల జాగిలాలు పనితీరు డ్రోన్స్ వినియోగం వేలిముద్రల సేకరణ బాడీ వార్న్ కెమెరాలు, లాక్డౌ హౌస్, మానిటరింగ్ సిస్టం ట్రాఫిక్ పోలీసులు వినియోగించే బ్రీత్ ఎనలైజర్స్ , స్పీట్ గన్, మరియు ఇతర పరికరాలు నేర పరిశోధనలో బాంబులను గుర్తించడంలో పోలీస్ డాగ్స్ పని తీరు, బాంబు డిస్పోజల్ పరికరాల గురించి కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించి క్లిష్ట సమయాల్లో ఏ ఆయుధాన్ని ఏ విధంగా వినియోగిస్తారు వాటి పని తీరు గురించి ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్పీతో పాటు, డీఎస్పీలు విజయకుమార్, ఆదినారాయణ , శ్రీనివాసులు , ఏవో సుజాత , సూపర్డెంట్ సరస్వతి ఎస్బిసిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, సిఐలు సురేష్ సునీత, నరేందర్ రెడ్డి, ఇందిర, ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, ఆర్ ఐ లు మహేష్ ,వలి, ఆర్ఎస్ఐలు వీరన్న ,ప్రదీప్ సింగ్, వివిధ కళాశాల విద్యార్థినిలు ఎన్జీవోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుధాలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ

: ప్రతిజ్ఞ చేస్తున్న జిల్లా ఎస్పీ వి.ర త్న

రైతులు పడుతున్న కష్టాలు పాలకులకు కనబడటంలేదు..!

-విమర్శించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి - మిరప, పత్తి, పప్పుశెనగ, సీడ్ జొన్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి - ఉరవకొండ నుండి కలెక్టర్ ఆఫీస్‌కు మోదలైన 'రైతుల పాదయాత్ర'

-పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన రైతులు

ఉరవకొండ, మార్చి 7 ప్రభాతవార్త

ఆరుగాలం శ్రమించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలేక రాష్ట్రంలో రైతులు పడుతున్న కష్టాలు పాలకులకు కనబడటం లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. మిరప, పత్త